మా కస్టమర్ దేవుళ్ళకు క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి మరియు ఉగాది శుభాకాంక్షలతో...

జయశ్రీ సూపర్ మార్కెట్
వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి 2000/- కొనుగోలుపై స్ర్కాచ్ కార్డ్ పొందండి
50/- ల నుంచి 5,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి

16-11-2023 నుండి ఆఫర్ ప్రారంభం
వాట్సాప్ ఆర్డర్ కొరకు : 98491 99396, 95530 73739

మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (నెహ్రూ బజార్, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (వాటర్ ట్యాంక్ ఎదురు వీధి, మార్కాపురం)
మీరెంతగానో అభిమానించి, ఆదరించిన మీ... జయశ్రీ సూపర్ మార్కెట్ (గ్రీన్ పార్క్ రెస్టారెంట్ ఎదురు, కంభం)

1500/- ఆపై కొనుగోలు పై ఉచిత హోమ్ డెలివరి

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 10 ఆదివారం సంపుటి : 27 సంచిక : 271

# ప్రభుత్వ పథకాలు

## సోషల్ మీడియాలో ఫోకస్ కావాలి

### - సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కేపీ




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి ఆత్మీయ సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి పాల్గొన్నారు. 2లో

# ఓటరు నమోదు ప్రక్రియలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### - భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లిస్తారు
### - మాజీ ఎమ్మెల్యే కందుల




అగ్ని న్యూస్,మార్కాపురం: ఓటరు నమోదు ప్రక్రియలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లిస్తారని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రక్రియలో పాలు పంచుకుంటున్న క్రింది నుండి పై స్థాయి అధికారుల వరకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఓటర్ నమోదు ప్రక్రియలో పాలు పంచుకోవాలని క్షేత్రస్థాయికి వెళ్లి బి ఎల్ ఓ లు అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయాలని కోరారు. 2లో

# నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్ పరిధిలో ప్లాస్టిక్ వాడకం నిషేదం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల, డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ మార్కాపురం వారి ఆదేశాలతో నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్ పరిధిలో జనవరి 1 తేదీ నుండి ప్లాస్టిక్ వస్తువులు పడవేయుట పూర్తిగా నిషేదించనున్నట్లు రేంజ్ అధికారి నీలకంటేశ్వరరెడ్డి తెలిపారు. 2లో

# పార్టీలకతీతంగా సర్పంచుల సమస్యలపై పోరాటం చేయాలి

### - సర్పంచ్ ల సంఘం నిర్ణయం



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రవ్యాప్తంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి గ్రామ సర్పంచుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు 2లో

### ప్రభుత్వ పథకాలు సోషల్ మీడియాలో ఫోకస్ కావాలి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా నియోజకవర్గంలో అద్భుతంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు సోషల్ మీడియాలో ఫోకస్ కావాలి అని ఆకాంక్షించారు.మీరు ఎంత బాగా పనిచేస్తే అంత మంచి ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమరి శ్రీనివాస రెడ్డి, ప్రకాశం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజిరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ వాసుదేవ రెడ్డి , అన్ని మండలాల కన్వీనర్లు, కో- కన్వీనర్లు పాల్గొన్నారు.

### ఓటరు నమోదు ప్రక్రియలో అధికారులు

## నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

అలాగే దొంగ ఓట్లను ఎంక్వయిరీ చేసి తొలగించాలని అధికార పార్టీ మాటలు విని నమోదు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం చెప్పిందని, ఒకవేళ నమోదు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడితే అధికారులు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు 3వ నెంబర్ గేటు నిన్న కొట్టుకు పోయిందని, గతంలో 5వ నెంబర్ గేటు సైతం కొట్టుకు పోయింది అని గతంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే గేట్లు కొట్టుకు పోయేవి కావని ప్రభుత్వం జల వనరుల ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా గాలికి వదిలేసింది అని అన్నారు. ప్రాజెక్ట్ ల నిర్వహణలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చివరికి ఒక మత్స్యకారుడు సైతం చనిపోయే పరిస్థితి కల్పించారని దీనికి ఏమి సమాధానం చెప్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నాయకులు సత్యనారాయణ ,మౌలాలి , కొప్పుల శ్రీనివాస్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

### నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్ పరిధిలో ప్లాస్టిక్ వాడకం నిషేధం

ఎర్రగొండపాలెం రేంజ్ లోని గ్రామాల్లో,రోడ్ల వెంట ప్లాస్టిక్ వస్తువులు పారవేయుట నిషేదించినవిషయాన్ని రేంజ్ అధికారి నీలకంటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం నాగార్జునసాగర్ టైగర్ రిజర్వ్ పరిధిలో తండా ఈ ఏం సి చెక్ పోస్ట్ వద్ద వాహనదారులకు ఏ పి ఎస్ ఆర్ టి సి ప్రయాణికులకు, నరజాముల తండా గ్రామం లోని ప్రజలకు కూల్డ్రింక్ షాప్ ల యజమానులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీటు అధికారులు నారాయణ, దాసయ్య, ఈ ఏం సి చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

## పార్టీలకతీతంగా సర్పంచుల సమస్యలపై పోరాటం చేయాలి

తీసుకోవాలని మార్కాపురం సర్పంచ్ ల సంఘం నాయకులు శనివారం స్థానిక ఆర్ అండ్ బి అతిధి గృహం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రామ సీమలే దేశానికి పట్టు కొమ్మలని, కానీ నేడు అటువంటి గ్రామాలు సమస్యలతో కునారిల్లుతూ సర్పంచుల హక్కులను కూడా కాల రాస్తున్నాయని అన్నారు.సరైన నిధులు సమకూడక ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా అభివృద్ధికి నోచుకోక సర్పంచుల హక్కులు కూడా హరించి పోతూన్నాయని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ సభ్యులు అంటూ ఒక పార్టీకి కొమ్ము కాస్తూ సంఘ కార్యకలాపాలు నిర్వహిస్తే సహించమని పార్టీలకతీతంగా సర్పంచుల సమస్యలపై ఐక్యంగా పోరాటం చేస్తే అందరం కలిసి సమస్యలు పరిష్కరించుకోవచ్చుని ఏ ఒక్క పార్టీకి వత్తాసు పలుకుతూ మరో పార్టీని దూషిస్తూ సర్పంచుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని వారు ఈ సందర్భంగా నాయకుల చర్యలను ఖండించారు. ఒక పార్టీ రంగు పూసుకొని సర్పంచ్ ల సంఘ నాయకులమని మరోసారి మార్కాపురం ప్రాంతంలో తిరిగే నాయకులకు బుద్ధి చెబుతామని అన్నారు. అందరం కలిసి ముందుకు కదలి మన సమస్యలను పరిష్కరించు కొందామని గ్రామాలలో సమస్యలు లేకుండా మంచి పరిపాలనను అందించిన సర్పంచులు గా గుర్తింపు పొందుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం సర్పంచ్ దయ్యాల నాధగురుబ్రహ్మం, భూపతిపల్లి సర్పంచి మున్నంగి కోటేశ్వరి లాజరు, కోలభీమునిపాడు సర్పంచ్ చిట్యాల సుబ్బారెడ్డి, ఇమ్మడి శ్రీరాములు , డి.వెంకటేశ్వర రెడ్డి, కె.బాలమ్మ, వి.వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి, శ్రీను, టి.రమణమ్మ వెంకటేశ్వర్లు, నాగరాజు సుబ్బారెడ్డి తదితర సర్పంచులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ పథకాల పై బీజేపీ నాయకుల ప్రచారం



అగ్ని న్యూస్, గిద్దలూరు: కేంద్రప్రభుత్వ పథకాల పై మండలంలోని దిగువ మెట్ట గ్రామం లో ఇంటి ఇంటికి కరపత్రాల ద్వారా గిద్దలూరు రూరల్ బీజేపీ అధ్యక్షుడు కె తిరుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు ప్రచారం చేస్తూ అవగాహన కల్పించారు. కేంద్రం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం కు ఇంటిని ఏర్పాటు చేసుకోవడానికి 1,50,000 రూపాయలు ఇస్తుందని అంతే కాకుండా విశ్వకర్మ కౌసల్య యోజన పథకం ద్వారా చేతి వృత్తులు చేసే వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని 1లక్ష రూపాయలు రుణం ఇస్తారని ,ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ లేని వారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇవ్వటం జరగుతుంది కావున లేని వారు ఈ అవకాశం వినియోగించు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు,పట్టణ కార్యదర్శి యం వి రమణ, రమేష్ లు పాల్గొన్నారు.

## రూ 396 లతో భీమా పాలసీ



- అనుకొని సంఘటన జరిగితే కుటుంబానికి 10 లక్షలు
- ఒక భాధిత కుటుంబానికి 10 లక్షల చెక్ అందజేసిన పోస్టల్ ఎస్పీ
- పోస్టల్, టాటా, బజాజ్ అలయన్స్ ఆధ్వర్యంలో భీమా
- పొదిలి పోస్ట్ ఫీస్ లో ప్రత్యేక డ్రైవ్...

అగ్ని న్యూస్, పొదిలి: తపాలా భీమాతో జీవితాలకు భరోసా ఉంటుందని పోస్టల్ మేనేజర్ నాగేశ్వర రావు తెలిపారు.పొదిలి తపాలా కార్యాలయం ఆధ్వర్యంలో భీమా పాలసీ పై ప్రత్యేక డ్రైవ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ మేనేజర్ నాగేశ్వర రావు మాట్లాడుతూ రూ 396 లతో భీమా పాలసీ చేయించుకున్నట్లైతే అనుకోని సంఘటన జరిగితే కుటుంబానికి 10 లక్షలు అందజేయడం జరుగుతుందనీ పేర్కొన్నారు.భద్రత లేని రంగంలోని కార్మికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ఈ అవకాశాన్ని అందరు ఉపయోగించు కోవాలని పోస్టల్ అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, టాటా భీమా ఆనంద్ పాల్గొన్నారు.

# జీవాల తాగునీటి సమస్యను పరిష్కరించాలి



అగ్ని న్యూస్, ఒంగోలు:ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటి తొట్లు కట్టించి గొర్రెలకు తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని ఏపీ గొర్రెలు , మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ కోరారు.జిల్లా కమిటీ తరఫున శనివారం చీమకుర్తి నివాసంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రధానంగా జిల్లాలో మార్కాపురం, కనిగిరి, ఎర్రగొండపాలెం, గిద్దలూరు,దర్శి నియోజకవర్గాలలో గొర్రెలకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సరైన వర్షాలు లేక గ్రామాలలో చెరువులు కుంటలో వాగులు ఎండిపోయి గొర్రెలకు పశువులకు తాగు నీళ్లు లేక గొర్రెల పశువుల కాపర్లు ఇబ్బందులు పడుతున్నారు సమస్య తీవ్రంగా ఉందన్నారు. అక్కడక్కడ పడిన వర్షాలకు కుంటల్లో ఉన్న నీటిని రైతుల మోటార్లుపెట్టి తోడేస్తున్నారని దీని వలన సుదూర ప్రాంతాలకు కుటుంబాలని వదిలి వలసలు పోవడం జరుగుతోందన్నారు. అప్పటి నుండి అనేక యాక్సిడెంట్లు జరగడం ప్రమాదాలు జరిగి జీవాలు చనిపోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు.కనుక రాష్ట్రప్రభుత్వం ద్వారా గాని ,జిల్లా పరిషత్ ద్వారా గాని ప్రత్యేకమైననిధులు కేటాయించి ప్రతి గ్రామంలో బోర్లు వేసి నీటితోట్లు కట్టించాలని తద్వారా పశువుల దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ విషయమై స్పందించిన చైర్మన్ జెడ్పీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్, సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు, జిల్లా సహాయ కార్యదర్శి ఖండే బాలకృష్ణ,అధ్యక్షులు బొడ్డు రామరాజు, గౌరవ అధ్యక్షులు గుమ్మా బాలనాగయ్య,జిల్లా నాయకులు,రావెళ్ల వెంకట్రావు, నక్క గంగరాజుతాళ్లూరి శ్రీనివాసరావు,బొమ్మన బోయిన శివయ్య పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి శరణు ఘోషతో శోభాయమానంగా నగరోత్సవం

## - పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు





అగ్ని న్యూస్, ఒంగోలు: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ హరిహర సుతహా అయ్యప్పస్వామి అభిషేకాల కార్యక్రమం శనివారంహా ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యులు, శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిహర క్షేత్రంలోఅయ్యప్ప స్వామి అభిషేకంలో భాగంగా శనివారంహా ఉదయం అయ్యప్పస్వామి వారికి మహా గణపతి పూజ గంగ పూజ, మండపారాధన మహన్యాసక పఠనం,ఆదిత్యాధి నవగ్రహ పూజ అనంతరం అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు,అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన,మంగళహారతులు, మంత్ర పుష్పం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు,శిద్దా పాండురంగారావు దంపతులు, శ్రీ అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం శిద్దా రాఘవరావు దంపతులుశ్రీ అయ్యప్పస్వామి వారిని , మంగళ వాయిద్యాల వేద మంత్రాలతో స్వామి వారినిహా అంతరాలయానికి చేర్చి విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. శ్రీ హరిహర క్షేత్రంలో అభిషేకాలు సందర్భంగా సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలతో హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అట్టహాసంగా అయ్యప్పస్వామి నగరోత్సవం

మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం వీనులవిందుగా, కమనీయంగా సాగింది.ఈ సందర్భంగా శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం పునస్కరించుకొని ఊరేగింపు రథాన్ని విశేషంగా పూలు,విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శిద్దా రాఘవరావు దంపతులు,టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు శిద్దా కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి నగరోత్సవం లాంఛనంగా ప్రారంభించారు.చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో జ్యోతి ప్రదర్శన నగరోత్సవానికి ప్రత్యేక శోభను తెచ్చింది.సర్వ దీక్షా స్వాములు,గురు స్వాములు నగరోత్సవంలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి భజనలు,కీర్తనలను భక్తిపారవశ్యం ఆలపించారు.మంగళ వాయిద్యాలు,కీర్తనల తో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో జరిగింది.చీమకుర్తి ప్రధాన రహదారి వెంట మహిళలు శ్రీ అయ్యప్పస్వామి వారికిహా కొబ్బరికాయలు కొట్టి అయ్యప్పస్వామి హారతులు అందుకొన్నారు.అయ్యప్పస్వామి నగరోత్సవంలో సర్వ దీక్షా స్వాములు, మహిళా భక్తులు,చీమకుర్తి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకుహా సాగింది. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు, భక్తులకు,స్వాములకు ప్రత్యేక ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు, చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు,చీమకుర్తి కి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## కార్తీక మాస వన భోజనాలకు ఆహ్వానం

అగ్ని న్యూస్, మార్కాపురం: సగర ఉప్పర వంశస్థుల సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం ను తేది ఆదివారం న ఉదయం 8.00 గంటలకు కొండేపల్లి రోడ్డులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ప్రాంగణం-అమ్మవారిపల్లి మార్కాపురం నందు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం గౌరవాధ్యక్షులు సతికెల రామకృష్ణ, అధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మేడిగ వీరాంజనేయులు, కోశాధికారి వట్టం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి సన్నిధిలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపనున్న సగర (ఉప్పర) కార్తీక మాస వన భోజనాల కార్యక్రమానికి మార్కాపురం డివిజన్ పట్టణ, గ్రామీణ సగర సోదర, సోదరీమణులందరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించే చిన్నారుల నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలలో సగర బంధువులు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పవిత్ర కార్తీక మాసంలో ఆడబిడ్డల చేతి భోజనాన్ని ప్రసాదం గా స్వీకరిస్తే ఆడపిల్లలకు సౌభాగ్యం పురుషులకు ఆయురారోగ్య ఐశ్వర్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ప్రతి సగర ఉప్పర సోదర, సోదరీమణులందరూ ఈ వన భోజనాల కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 8500851043, 8096569877 లను సంప్రదించాలని కోరారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో వాహనం



అగ్ని న్యూస్, కంభం: బెస్తవార పేట సమీపంలో అనంతపూర్ టు అమరావతి జాతీయ రహదారిపై బైక్ పై వెళ్తున్న వ్యక్తిని బొలెరో వాహనం ఢీకొంది. బైక్ పై ఉన్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి వ్యక్తి పూసలపాడు బోల్ల బాలిరెడ్డి గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## గుండ్లకమ్మ ప్రాజెక్టు ను గాలికి వదిలేసిన జగనన్న

- నైతిక బాధ్యతగా నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాజీనామా చేయాలి
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా

అగ్ని న్యూస్,పొదిలి: కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు కొట్టుకొని పోయి రెండు టీఎంసీల నీరు సముద్ర పాలు కావడం బాధాకరమని నీటి ప్రాజెక్టులు నిర్వహణలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని దీనికి నైతిక బాధ్యతగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సైదా పొదిలి లో జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఆగస్టు 31వ తేదీన మూడో గేటు కొట్టుకొని పోయిందని ఇప్పటికీ సుమారు ఏడాదిన్నర కావస్తుందని దానికి మరమ్మత్తులు చేయడంలో కొత్త గేటు బిగించడం లో ప్రభుత్వం వైఫల్యం చెందిందని,ప్రాజెక్టు నిర్వహణ కాకుండా కనీసం గ్రీసు కూడా పూసే పరిస్థితి ఇరిగేషన్ శాఖ వద్దలేదని ఆయన ఎద్దేవా! చేశారు. గుండ్లకమ్మ జలాశయం కింద కుడి ఎడమ కాలువల పరిధిలో దాదాపు 80 ఎకరాల ఆయకట్టు ఉందని, రిజర్వాయర్ లో చేపల వేటతో 2000 పైగా మత్స్యకార కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని ఇలాంటి ప్రాధాన్యత గల రిజర్వాయర్ ను ప్రభుత్వం గాలికొదిలేసిందని సైదా అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్మించి 15 ఏళ్లు పూర్తి కాకముందేనిర్వహణ వైఫల్యం మూలంగా గేట్లు తుప్పు పట్టి పోయాయని, మొత్తం 15 గేట్లలో చాలావరకు పాడైపోయాయని వాటిని మార్చాలని మూడేళ్ల కిందటే నిపుణులు ప్రభుత్వానికి నివేదించారని, ముఖ్యంగా 6,7 నెంబర్ గేట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వాటి తక్షణమే మరమ్మత్తులు చేయాలని నిపుణుల కమిటీ ప్రభుత్వానికి సూచించింది. మొత్తానికి మూడు కోట్ల రూపాయలతో మరమ్మతులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారని కేవలం 98 లక్షల మాత్రమే మంజూరు చేసే ప్రభుత్వం చేతులు దులుపుకుందని సైదా అన్నారు. గత ఏడాది ఆగస్టు 31 రాత్రి మూడో నెంబర్ గేటు కొట్టు పోయిందని, సాఫ్ట్ లాక్ గేటు పెట్టే లోపే ప్రాజెక్టులోని నీళ్లన్నీ వృధాగా సముద్రంలో కలిసిపోయాయని ఆయన అన్నారు. తరువాత కేంద్ర ఆకృతుల సంస్థ అధికారులు ప్రాజెక్టును సందర్శించి మొత్తం గేట్లు బాగు చేయాలని తేల్చి చెప్పారు. 9.4 కోట్ల రూపాయలు అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపా ధనలను పంపారనీ ,కానీ ఇప్పటివరకు మొదటిసారి కొట్టుకుపోయిన గేటు మరమత్తులకే దిక్కు లేదని సైదా తీవ్రంగా విమర్శించారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని హనుమాన్ జంక్షన్ కుంట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పెద్దారవీడు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కొటారు కొండయ్య ఆధ్వర్యంలో శనివారం సోనియా గాంధీ 76 వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో కొటారు కొండయ్య మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సోనియమ్మ భర్త రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కూడా భయపడకుండా తనకు తన పిల్లలకు ప్రాణహాని ఉందని తెలిసినా కూడా రాహుల్, ప్రియాంకా గాంధీ లను దేశ ప్రజల కోసం ప్రాణాలను ఘనంగా పెట్టిన ధీర వనిత సోనియాగాంధీ అని 2024 లో సోనియమ్మ ఆశీస్సులతో రాహుల్ గాంధీ నాయకత్వంలో బీజేపీని ఓడించి దేశాన్ని బీజేపీ కబంధ హస్తాల నుండి కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలుగా మనందరి మీద ఉన్నదని తెలిపారు. సోనియా గాంధీ ఒక త్యాగశీలి అని కొనియాడారు సోనియా గాంధీ చేసిన త్యాగాలను గుర్తుచేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రత్యేకంగా రెండు బాణాలను దేశం మీదకి వదిలిందన్నారు వీరిలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నేతృత్వంలో రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది అన్నారు. త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు సొంటి శ్రీనివాసరెడ్డి, కొలబర్ల మోసే బాబు మాజీ సర్పంచ్ ఉప్పలపాటి చిన్న కాశయ్య. నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.


## కేసుల పరిష్కారమే జాతీయ లోక్ అదాలత్ ల లక్ష్యం




అగ్ని న్యూస్, గిద్దలూరు: శనివారం దేశవ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా గిద్దలూరు కోర్ట్ ఆవరణ నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ వల్ల ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగునని మరియు డబ్బు, సమయం ఆదా అవుతుందని తెలియజేశారు. ఈ లోక్ అదాలత్ లో మొత్తం కేసులు 126 పరిష్కరించబడినవి. సివిల్ కేసులు 4 క్రిమినల్ కేసులు 113,బి.యస్.ఎన్.ల్ కేసులు 9పరిష్కరించబడినది.. ఈ లోక్ అదాలత్ లో బెంచి సభ్యులుగా జి.ఆనంద్ కుమార్, ఎం.పిచ్చయ్య న్యాయవాదులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. శ్రీనువాసులు,బార్ అసోసియేషన్ అధ్యక్షులుయస్.కె.యాసిన్ భాష, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్ అద్దంకి.మధుసూధనరావు పాల్గొన్నారుఅదే విధంగా ఎక్కువ కేసులు పరిష్కరించడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జడ్జి అభినందించారు.

# గెలుపు గుర్రాలకే టికెట్లు

**- టిడిపి అధినేత చంద్రబాబు**



అగ్ని న్యూస్,బాపట్ల: బాపట్ల టిడిపి కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో చంద్రబాబు శనివారం భేటీ అయ్యారు. అంతర్గతంగా సర్వే చేయిస్తున్నానని, పనితీరు బాగా లేకపోతే టికెట్ ఇవ్వనని, అలాంటి నేతలకు ప్రత్యామ్నాయం చూపించి పక్కన పెడతానని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని అధిష్టానం చూసుకుంటుందిలే అని ఇన్చార్జిలు తమ మీద పెట్టొద్దని బాబు హెచ్చరించారు. ప్రతి కార్యక్రమంలో జనసేనతో కలిసి వేదికను పంచుకోవాలని టిడిపి నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రజలకు టిడిపి అవసరం ఎంతో ఉందన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# కమనీయంగా శాంతి కళ్యాణం





అగ్ని న్యూస్, మార్కాపురం: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి శనివారపు శాంతి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు.ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు స్వామివారి ఉత్సవ మూర్తులను నేత్రపర్వంగా అలంకరించారు. మద్యమండపంలో ఉభయదారులు పెళ్లి పెద్దలుగా కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. 11 మంది దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, కళ్యాణం కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

# క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయి



అగ్ని న్యూస్,మార్కాపురం: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని యం పి పి పోరెడ్డి అరుణాచెంచి రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి తో కలిసి ఎంపీడీవో తోట చందన చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు శనివారం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అరుణ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర అనేది రాష్ట్ర వ్యాప్త క్రీడ కార్యక్రమమని ఇందులో క్రికెట్, వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ లో పోటీలు జరుపుతారని తెలిపారు. ఇది డిసెంబర్ 15నుండి ఫిబ్రవరి 3 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయి లో జరుగుతుందని ఈ క్రీడలలో ఉత్సాహంగాపాల్గొనమని ఎంపిడిఓ చందన కోరారు. క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని వాటి వలన ఆరోగ్యకరమైన జీవన శైలి అలవర్చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, రమణారెడ్డి, వంశీ, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, హర్ష, నాసర్ వలి, రేవతి, మహేశ్వర రెడ్డి, నారాయణ రెడ్డి, శారద, వాలంటీర్లు ,ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.





08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org